www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక




ఆరోగ్య ప్రదాయిని యోగా !



శనివారం 21 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 89 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# బనకచర్లపై ఏపీ సీఎంతో చర్చలకు సిద్ధం

- -జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- -ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- -ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- -23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- -బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- -ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- -ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ జూన్ 20**

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.





## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

- ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం
- 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
- 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
- పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
- బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**పాట్నా,జూన్20:**

బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ..



## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

- వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
- ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే
- అమిత్ షా వ్ఆయఖ్యలకు
- ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్

న్యూఢిల్లీ,జూన్20:

ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో



## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

ఏడెకరాల వరకున్న వారికి నిధులు జమ




## కేసీఆర్ హయాంలో మరో అక్రమం

సీఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు -ప్రత్యేకంగా 917 జీవో విడుదల

**హైదరాబాద్,జూన్ 20:**

బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు




## యోగాతో యోగ్యత వస్తుంది

ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు

కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్,జూన్20:**

యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం



# బనకచర్లపై ఏపీ సీఎంతో చర్చలకు సిద్ధం

తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి–పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016–2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే

తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.

ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి–పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన–అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై–యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య ప్రదాయిని యోగా !

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీయంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది

ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ



పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందుకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నేర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వచ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

## మిర్చి కన్నా పత్తి సాగే బెటర్

**ఆదిలాబాద్,జూన్20**

: అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి

పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుడ పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

### ఇంగ్లీష్ వద్దనడం పేదలను

# చులకన చేయడమే

రాహుల్ పేర్కొన్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుంటారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

హైదరాబాద్,జూన్ 20:

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.

## యోగాతో యోగ్యత వస్తుంది

చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

## కేసీఆర్ హయాంలో మరో అక్రమం

వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015–16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది.

2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్టాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వ్యర్థం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

## కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

**నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా**

**టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు**

**నాముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్**

**22న జరగాల్సిన భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా**

**మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కొండా సురేఖ విమర్శలు**

వరంగల్,జూన్ 20: నా మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు కూర్చోవడానికి కడియం నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్

అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపారు. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని చెప్పుకొచ్చారు. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపారు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగారు. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడింది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు.. అక్కడ ఏళ్లుగా పని చేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం.. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించించారు. అయితే ఈనెల 22న జరగాల్సిన భద్రకాళీ అమ్మవారి బోనాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించాం. కొందరి అభ్యంతరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. అసాంఘిక శక్తులతో గొడవలు సృష్టిస్తారనే అనుమానం ఉంది. మాంసాహారంతో బోనాలు చేస్తారని కొందరు తప్పుడు సంకేతాలు తీసుకెళ్లారు. భద్రకాళీ బోనాల నిర్వహణపై సంప్రదింపుల తర్వాత కార్యచరణ ప్రకటిస్తాం. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళీ అమ్మవారికి బోనం సమర్పిస్తాం.

# అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా భద్రాచలంలో నిర్వహించిన ఒలంపిక్ రన్ సక్సెస్

### జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 20 /అక్షరం న్యూస్ :**
ఉల్లాసంగా భద్రాచలంలో ఒలంపిక్ డే రన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 18 తారీకు పాల్వంచలో మొదలైన ఒలంపిక్ రన్ నిన్న దమ్మపేట చేరుకుని ఈరోజు ఉదయం 6:30 కి భద్రాచలం లో ఒలంపిక్ జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే శ్రీ తెల్ల వెంకటరావు గారికి అందజేశారు ఈ సందర్భంగా తెల్ల వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలంలో త్వరలో ఒక 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలు సేకరించాలని త్వరలో ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ బి రాహుల్ ఐఏఎస్ గారి మాట్లాడుతూ భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని వారికి మా సహకారం ఇవ్వటం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రమ్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి చెడు వ్యసనానికి పోకుండా క్రీడల వైపు మల్లాలి అని భద్రాచలం ని గంజాయి రహిత పట్టణంగా మార్చాలని యువతని కోరారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులకు మంచి క్రీడా సదుపాయాలు కలగజేస్తే మంచి అంతర్జాతీయ క్రీడాకారులని అందచేస్తాము అని తెలిపారు. అనంతరము అంబేద్కర్ సెంటర్ నుంచి ఈ ఒలంపిక్ డే రన్ సుమారు 200 మంది స్థానిక క్రీడాకారులు చాలా ఉత్సంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే మహిధర్ చీఫ్ పాటర్న్ నాగ సీతారాములు వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ పి



నాగేంద్రబాబు భద్రాచలం కన్వీనర్ గిరి ప్రసాద్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాట్ల రాజు,జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కుంచాల రమేష్,ఉదయ్ కుమార్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జీ వి రామి రెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) పీడీలు శ్వేత దుర్గారావు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఇంచార్జ్ ఆర్ డిఓ/ సబ్ కలెక్టర్: కిరణ్మయి





**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 20/ అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మునిసిపల్ కా ర్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వ హించిన భూభారతి రెవెన్యూ సదస్సును ఎల్లారెడ్డి ఇన్చార్జి ఆర్డీవో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆమె రైతుల నుండి వచ్చిన దర ఖాస్తులను పరిశీలించి రెవెన్యూ అధికారు లకు సిబ్బందికి పలు సూచనలు జారీ చే శారుఅలాగే ఇప్పటివరకు రెవెన్యూ సద స్సులలో ఎన్ని ఫిర్యాదులువచ్చాయో అధి కారులను అడిగి తెలుసుకున్నారువాటిని సాధ్యమైనంత త్వరగా పరిశీలించి పరిష్క రించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రేమ్ కుమార్ రెవెన్యూ అధికారులు జూనియర్ అసిస్టెంట్ లావ ణ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు సద్వినియోగం చేసుకోగలరు

### భద్రాచలంలో ది.29.06.2025న మరియు దుమ్ముగూడెంలో 30.06.2025న

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 20 /అక్షరం న్యూస్ :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకత్వంలో పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కొరకు ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు నిర్వహించబడుచున్నవి.
ఈ ఆరోగ్య శిబిరము భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి, భద్రాచలం నందు ది.29.06.2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపినారు.ఈ శిబిరములో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డా౹౹వి, జయభారతి, సర్జికల్ అంకాలజిస్టు డా?యం. మధుమోహన్ రెడ్డి నిపుణులైన వైద్యులచే నిర్వహించబడును.
ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందించబడునని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరని, సహకారం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కి రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా౹౹ఎస్.ఎల్.కాంతారావు ధన్యవాదాలు తెలిపినారు.




ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా౹౹ఎస్. ఎల్. కాంతారావు, వై. సూర్యనారాయణ, ఎ. జగదీష్, బి. రాజారెడ్డి, డా?బి. సుబ్బరాజు, డా౹౹ఎయం.మోహన్రావు, వి.కామేశ్వరరావు, డా? జీవివి సుదర్శన్ రావు, గట్టు వెంకటాచారి, డా? పి. రాజశేఖర్, పాకాల దుర్గా ప్రసాద్, లయన్ కమలా రాజశేఖర్, డా? భాను ప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి ప్రథమ వర్ధంతి కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్, జూన్ 20 (అక్షరం న్యూస్)**
చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణాహరి,నాయకులు ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్, కడారి శంకర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి-పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 20/అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య కా ర్యక్రమాల్లో భాగంగాఎల్లారెడ్డి మునిసిపల్ కేంద్రంలోని రెండవ వార్డులో తడి%-%పొడి చె త్త వేరు చేసే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించిస్థానిక ప్రజలకు ప్రతిజ్ఞ చేయించా రు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మ హిళ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ పా ల్గొన్నారుఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూరాబోయే వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీ జనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ప్ర తి శుక్రవారం ఫ్రైడే %-%



డ్రైడేగా నిర్వహిస్తూ ప్రజల్లో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెం పొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముంద డుగు వేసిందన్నారు ఈ క్రమంలోనే శుక్రవా రంరెండవవార్డులో దోమలనివారణకు మం దు పిచికారి చేపట్టినట్లు తెలిపారుప్రతి ఒ క్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గుంటలు డ్రై నేజీల్లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు ఏవైనా సమస్యలు ఎదురైతే తాము వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉం టామనిఅవసరమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేసినట్టు పేర్కొంటూ, పారిశుధ్యంపై ప్రజల కు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించ డం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులుస్థానిక నాయకులు మహి ళా సంఘాలు యువత పాల్గొని తమ పరి సరాలను శు భ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు

# డ్రగ్స్అరికట్టడంలో యువతముందుండాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్: డాక్టర్ ఇ లక్ష్మీనా రాయణ




**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 20/ అక్షరం న్యూస్:**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మా ణం కోసం యువత ముందుండాలని ఎల్లా రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్ట ర్ ఇ.లక్ష్మీనారాయణ అన్నారుతెలంగాణ ప్రభుత్వ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో తరపు న శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు అ వగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అధ్యా పకులు సిబ్బందివిద్యార్థుల చేత ప్రతిజ్ఞ చే యించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రి న్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణతో పా టు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాంత్ కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయకర్త డావిశంకరయ్య అధ్యాప కులు జంగం శివకుమార్ అమరేశం ప్రభా కర్ రావు డాక్టర్ అరుణ్ కుమార్ నాగనిక డాక్టర్ సిద్దు రాజు రాణి డాక్టర్ గంగారెడ్డి చంద్రకాంత్ డాక్టర్ గోదావరి తదితరులు పాల్గొన్నారు

# గాందీనగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ, అక్షరాభ్యస కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్, జూన్ 20 (అక్షరం న్యూస్)**
చొప్పదండి పట్టణం లోని గాంధీనగర్ అంగన్వాడీ సెంటర్ లొ శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణం లోని 2 వ, 5 వ సెంటర్స్ వారు హాజరు అయినారు. అలాగే అక్షరాభ్యస కార్యక్రమంని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లులు, టీచర్స్ దేవమని , సుశీల ఆయా లక్ష్మి, పిల్లలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 20 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుఅనారోగ్యంతో చికిత్స పొంది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సీయం రిలీఫ్ కి అప్లై చేయగా దిక్కులు రావడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గారి చేతుల మీదుగా చెక్కులు పొందిన వారుమధునూరి భాస్కర్ వర్మ24,000రూ,,లు భద్రాచలం, దొడ్డి. కల్పన34,000రూ,,లు భద్రాచలం కు చెందిన వారికి చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే పాయానికి నిరసన సెగ

### గత పది రోజులుగా త్రాగునీరు రావడంలేదని బిందెలతో బైఠాయించిన స్థానికులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు మండలం/జూన్20(అక్షరం న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న స్థానిక పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం కాన్వాయ్ కి అడ్డంగా నీళ్ల బిందెలతో కూర్చుని స్థానికులు నిరసన తెలియజేశారు దీనితో కొద్దిసేపు స్థానికులకు అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది, స్థానిక అధికారులకు మంచినీటి సమస్యపై గత కొన్ని రోజులుగా ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవడంలేదని త్రాగునీరు కొరకు తమకు తీవ్ర ఇబ్బందు లు ఎదురవుతున్నాయని పైప్లైన్ మరమ్మత్తుల సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను సైతం మరిచారని, స్థానిక నాయకత్వం ఏమాత్రం తమ సమస్యల గురించి పట్టించుకోవడంలేదని తమకు సత్వరమే పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు

# బాధిత కుటుంబానికి చేయూత గా స్కైలాబ్ రెడ్డి.

**శంకరపట్నం/కరీంనగర్/జూన్ 20(అక్షరం న్యూస్)**
శంకరపట్నం మండలం అంబల్పూర్ గ్రామానికి చెందిన సముద్రాల మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి తన వంతు సహాయంగా పాశం స్కైలాబ్ రెడ్డి 50 కిలోల బియ్యాని అందజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల లక్ష్మణ్, శంకర్, సంజీవ్, రాజు, కుమార్, అంజి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న బీడీ పరిశ్రమ

## ప్రత్యామ్నాయ వృత్తుల్లో బీడి కార్మికులు



నిర్మల్,జూన్20: ప్రస్తుతం మారిన పరిస్థితుల కారణంగా జిల్లాలో బీడీ పరిశ్రమ దాదాపుగా అంతరించిపోయిందనే అంటున్నారు. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెటc వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో తప్పుకుంటు న్నారు. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడనున్నాయి. నిర్మల్ జిల్లాలో ఉన్న 60 వేల మంది కార్మికులతో పాటు వారిపై ఆధార పడుతున్న దాదాపు మరో 1.50 లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై ఆసక్తి చూపుతున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్, ÷నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో సేవలు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టుడమే జీవనాధారంగా ఉన్న అనేక కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

## వరంగల్ కోర్టుకు బాబు బెదరింపు

### ముమ్మర తనిఖీలు చేపట్టిన పోలీసులు

హనుమకొండ,జూన్20: వరంగల్ కోర్ట్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. డయల్100 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో పెట్టిన ఆరు డిటోనేటర్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సకాలంలో పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్ట్ పరిసరా ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఆధీనంలోకి తీసుకుని జల్లెడ పట్టారు. ఈ క్రమంలోనే కోర్టు ఆవరణలో భద్రపరిచిన 6 డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డిటోనేటర్లను ఆత్మకూరుకు చెందిన ఓ కేసు విషయంలో గతంలో స్వాధీనం చేసుకున్నవిగా గుర్తించారు.



డిటోనేటర్లకు సంబంధించిన కేసు ఎప్పుడు కొట్టివేసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజా బాంబ్ బెదిరింపు కాల్‌కు ఈ డిటోనేటర్లకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులు, కోర్టు సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. బెదిరింపు కాల్ చేసిన అజ్ఞాత వ్యక్తి కోసం గాలిస్తున్నారు. బాంబ్ బెదిరింపు కాల్‌తో జిల్లా కోర్టుకు వచ్చిన వారు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా కోర్టు వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

## కెసిఆర్‌ను విలన్ చేయే యత్నంలో హరీష్

### నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్
### జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు
### భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్



హైదరాబాద్,జూన్20: బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

### ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది
### రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం
### జగన్నాధుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా
### ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ




భువనేశ్వర్,జూన్ 20: ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను

సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

### మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ వెల్లడి



సిద్దిపేట,జూన్ 20: దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని మంత్రి వివేక్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలందరూ ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతులందరికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందిస్తున్నామని, సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే సదుద్దేశంతో రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు అన్ని స్కీములు అమలు చేస్తామన్నారు. త్వరలోనే రాజీవ్ యువ వికాసం పథకం కూడా ప్రారంభమవుతోందని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలు, అధికారులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.

## దిశ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జూన్ 20/ అక్షరం న్యూస్:**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కా ర్యాలయంలో శుక్రవారంజరిగిన జిల్లా అభి వృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశ స మీక్ష సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మ దన్ మోహన్ రావుహాజరయ్యారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శా ఖలో టీచర్ల డిప్యూటేషన్ పై తమకు కనీస సమాచారంఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పాఠ శాలల పరిస్థితి ఎలా ఉందో నివేదిక ఇవ్వా లనిఅన్నారు ఎర్రపహాడ్ పాఠశాల భవనం కూలిపోయే స్థితిలో ఉంటే ఎస్ డి ఎఫ్ ని ధులనుండి 18 లక్షలు మంజూరు చేసిన ట్లు ఆయన తెలిపారుఈ సమీక్ష సమావే శంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురే ష్ షెట్కార్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

## అదానీ అండ్ అంబుజా సిమెంట్ ఆధ్వర్యంలో విజయవంతమైన క్విజ్ పోటీలు.



**హైదరాబాద్/ జూన్.20/ అక్షరం న్యూస్**

హైదరాబాద్ నగరంలోని అత్తాపూర్‌లో జరిగిన అదానీ సిమెంట్ అండ్ అంబుజా గౌరవ ఉత్సవ్ సమావేశం విజయవంతమైంది . గౌరవ ఉత్సవ్ సమావేశం సందర్భంగా కౌన్ బనేగా బున్యాది ఛాంపియన్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం కాంట్రాక్టర్ల నైపుణ్యం మరియు జట్టుకృషిని గుర్తించడం, అత్యుత్తమ పనితీరు కనబరిచిన కాంట్రాక్టర్లను అభినందించడం, వారి అత్యుత్తమ సహకారాలను గుర్తించడం లాంటి తదితర అంశాల్లో వారినీ ప్రోత్సహించడం జరిగింది. సిమెంట్ మరియు దాని అనువర్తనాల గురించి తెలుసుకోవడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలాజీ రావు, ఆర్. ఎస్.ఎం , గజేంద్ర గోడ్లే, నేషనల్ హెడ్ కస్టమర్ ఎక్సలెన్స్, కృష్ణనుని, ఆర్.టి. ఎస్.ఏం , ఏడుకొండలు , ఎస్.పి. పి
అంబుజా కవాచ్ మరియు ఎ.సి.సి వాటర్ షీల్డ్‌ను ప్రదర్శించారు.

## నగరంలోని పారామౌంట్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్

### వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసిన విదేశీయులు
### 18మంది అక్రమంగా ఉంటున్నట్లు గుర్తించిన పోలీసులు
### వారిని డిపోర్ట్ చేస్తామని ప్రకటించిన సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ

హైదరాబాద్,జూన్20: హైదరాబాద్ నగరంలోని పారామౌంట్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున పెద్దఎత్తున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ చట్టవ్యతిరేక కార్యకలాపాలు, విదేశీయుల అక్రమ నివాసాలపై ఆధారంగా పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. సుమారు 150 మంది పోలీసులు తెల్లవారుజాము 3 గంటల సమయంలో ఈ కాలనీని చుట్టుముట్టి సోదాలు ప్రారంభించారు. లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, హెచ్ఎన్‌యూ, ఏఆర్ విభాగాలకు చెందిన పోలీసులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సెర్చ్‌లో నైజీరియా, ఇథియోపియా, కెన్యా, సోమాలియా దేశాలకు చెందిన వలసదారులు పెద్దఎత్తున ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలామంది భారతదేశం వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నివసిస్తూ ఇల్లీగల్ కార్యకలాపాల్లో భాగం అవుతున్నట్లు పోలీసుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల్లో మొత్తం 18 మంది విదేశీయులు వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా జీవిస్తున్నట్లు గుర్తించారు. వారిని గుర్తించిన పోలీసులు త్వరలోనే డిపోర్ట్ చేయనున్నట్లు ప్రకటించారు.

ఈ సోదాల సందర్భంగా డాక్యుమెంట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50కి పైగా బైకులు, 5 కార్లను పోలీసులు సీజ్ చేశారు. అంతేకాక, గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్న బెల్ట్ షాపులు, హుక్కా సెంటర్లను గుర్తించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లు, గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. మద్యం అక్రమ నిల్వలు బయటపడటంతో, స్థానికంగా నడుస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలపై మరింత దృష్టి పెట్టనుని పోలీసులు అన్నారు.ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ, 'పారా మౌంట్ కాలనీలో కార్డన్ సెర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించాం. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండిపోయిన విదేశీయులను గుర్తించాం. వారి వివరాలు సేకరించి, త్వరలోనే డిపోర్ట్ చేయనున్నాం. మాదకద్రవ్యాల విషయంలో మేము చాలా సీరియస్‌గా ఉన్నాం. ఈ సెర్చ్‌లో డ్రగ్స్ లభించలేదు. కానీ భవిష్యత్‌లో ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్‌తో నగరంలోని ఇతర అనుమానస్పద ప్రాంతాల్లో కూడా ఇలాంటి తనిఖీలు జరపనున్నట్లు పోలీసులు సంకేతాలు ఇస్తున్నారు. విదేశీయుల పేరుతో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై పూర్తిస్థాయిలో పట్టు సాధించేందుకు ఇది ఒక ముందడుగుగా మారింది.


## బెంగాల్‌లో లారీని ఢీకొన్న బొలెరో వాహనం

### రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం

కోల్‌కతా,జూన్20:


పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. శుక్రవారం ఉదయం జాతీయ రహదారి-18పై నోమిషల్ గ్రామ సమీపంలో బొలెరో వాహనం.. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే వారంతా అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పురులియాలోని బారాబజార్ పోలీస్ స్టేషన్ పరిధి అడబానా గ్రామంలో జరిగిన వివాహానికి వీరంతా హాజరై.. కారులో తిరిగి వెళుండగా ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం నిమ్దిహ్ సమీపంలోని తిలైతాండ్‌కు వారంతా వెళ్తున్నారని వివరించారు. అతి వేగంతోపాటు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ప్రమాద వార్త తెలియగానే వారి కుటుంబలో తీవ్ర విషాదం నెలకొంది. కొన్ని గంటల క్రితమే వీరంతా వివాహ వేడుకల్లో పాల్గొని.. సందడి చేశారని.. పెళ్లికి వచ్చిన బంధువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వీరు బయలుదేరిన కొన్ని గంటలకే మృతిచెందారని తెలుసుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# సెమ్స్ జాతీయ ఒలింపియాడ్‌లో విశ్వభారతి విద్యార్థుల విజయం













**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గత విద్యా సంవత్సరంలో జనవరిలో జరిగిన జాతీయ స్థాయి సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఎన్టీపీసీ విశ్వభారతి, రామగుండం నవోదయ హైస్కూలు, సెయింట్ జోసెఫ్ హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో విశ్వభారతి విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అఖండ విజయం సాధించారు.

ఈ ఫలితాల్లో విశ్వభారతి నుండి:జి. సహస్ర – 4వ తరగతి – జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం

మేఘన –9వ తరగతి – జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

బి. శ్రీ సాయి – 5వ తరగతి – రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

పి. హితేశ్వర్ – 6వ తరగతి –రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానం

నవోదయ విద్యాలయం నుండి:

పి. శ్రేయాంక్ – 4వ తరగతి – రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం

డి. దీక్షిత – 5వ తరగతి – రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానం

సెయింట్ జోసెఫ్ పాఠశాల నుండి:

డి. రేష్వంత్ –9వ తరగతి – రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం

ఈ జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఫలితాలను సెమ్స్ నిర్వాహకులు అరుకాల రామచంద్రారెడ్డి హైదరాబాదులో ప్రకటించారు.రామగుండం ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల విశ్వభారతి విద్యాసంస్థల అధ్యక్షుడు బందారపు యాదగిరి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఈ విజయానికి బలమైన భూమిక అయిన ఉపాధ్యాయులను అభినందించారు."ఇలాంటి ఫలితాలు సాధించడానికి విద్యార్థులకు సరైన ప్రణాళికతో శిక్షణ ఇవ్వడం చాలా అవసరం. ఇది సాధారణంగా జరిగే పని కాదు. ఈ విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల త్యాగం ఫలితంగా వచ్చిన గర్వకారణమైన విజయం" అని ఆయన పేర్కొన్నారు.అభినందన కార్యక్రమంలో నవోదయ పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి గౌడ్, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోయెల్ జోసెఫ్, విశ్వభారతి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇటుక బట్టి యజమానిపై చర్యలు తీసుకోవాలి

## జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



**పెద్దపల్లి టౌన్ జూన్ 20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామంలో పీవీసీ ఇటుక బట్టీలో చిన్నపిల్లలతో వెట్టి చాకిరి చేపిస్తున్న యాజమాని వెంకన్న పై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు దళిత బహుజన లేబర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకరి కైలాసం శుక్రవారం ఫిర్యాదు చేశారు బట్టిలో బాలలతో ఎందుకు పని చేయిస్తున్నారని ప్రశ్నించినందుకు నన్ను కులం పేరుతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డాడని కమిషన్ సభ్యులకి తెలిపారు దీనిపై వెంటనే విచారణ జరిపించి యజమాని లైసెన్స్ రద్దు చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాల కార్మికులకు వెట్టి చాకిరి నుండి కల్పించాలని కోరారు కమిషన్ సభ్యుల సానుకూలంగా స్పందించడం జరిగిందని కైలాసం తెలిపారు ఆయన వెంట కండే కరుణాకర్ తదితరులు ఉన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## వయసుతో నిమిత్తం లేకుండా యువతి యువకులు, వృద్ధులు యోగా చేయాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి జూన్ 20 అక్షరం ప్రతినిధి**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ శనివారం ఉదయం యోగ కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతిరోజు ఉదయం వాకింగ్, యోగ, ఆసనాలు వేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వయసుతో నిమిత్తం లేకుండా యువతి యువకులు, వృద్ధులు ప్రతి ఒక్కరు పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని చాంద్ పాషా తెలిపారు.

# భవిత సెంటర్‌లను సమర్థవంతంగా నిర్వహించాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షజూలై చివరి నాటికి భవిత సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి

## భవిత సెంటర్ లో కనీసం 15 మంది దివ్యాంగ పిల్లలు ఉండాలి -పిల్లల రవాణా కోసం అవసరమైతే ఆటో, ఇతర వాహనాల ఏర్పాటు

## భవిత సెంటర్ నిర్వహణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–20 అక్షరం న్యూస్**

దివ్యాంగ విద్యార్థులు చదువుకునే భవిత సెంటర్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భవిత సెంటర్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భవిత సెంటర్లో అందుబాటులో ఉన్న విద్యార్థుల సంఖ్య, వసతులు, చేయాల్సిన మరమ్మత్తులు , తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగులైన పిల్లలకు బోధన అందించే భవిత సెంటర్ లలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టి జూలై చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. భవిత సెంటర్ లలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి కేంద్రం దగ్గర విద్యార్థుల సంఖ్య పెరగాలని, అవసరమైతే విద్యార్థుల రవాణా కోసం ఆటో ఏర్పాటుకు నిధులు కూడా మంజూరు చేస్తామని, ప్రతి భవిత కేంద్రంలో 15 కంటే తక్కువ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి సెంటర్ ను 5 నుంచి 10 లక్షలు ఖర్చుచేసి బాగు చేస్తున్నామని, భవిత సెంటర్ కు వచ్చే దివ్యాంగులైన పిల్లలలో స్పష్టమైన మార్పు కనిపించాలని, వినూత్న పద్ధతిలో దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యేలా బోధన చేయాలని అన్నారు. ప్రతిరోజు భవిత సెంటర్ లలో విద్యార్థుల ఆఖరి శాతం, ఎటువంటి ఆక్టివిటీస్ చేస్తున్నారో వివరిస్తూ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## భూ భారతి చట్టం అమలు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–20: అక్షరం న్యూస్**

ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి భూ భారతి చట్టం క్రింద జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తులను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటాయని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలంలో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటిస్ లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిడ్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మెగ్గు చూపాలని అన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీనివాస్ , సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## జూన్ 20 నుంచి జూన్ 26 వరకు నషా ముక్త్ భారత్ వారోత్సవాలు

## నషా ముక్త్ భారత్ వారోత్సవాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం సమీకృత లిజిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి నషా ముక్త్ భారత్ వారోత్సవాల పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జూన్ 20 నుంచి జూన్ 26 వరకు నషా ముక్త్ భారత్ వారోత్సవాల క్యాంపెయిన్ మన జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను ఈ క్యాంపెయిన్ లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకుని డ్రగ్ ఫ్రీ స్పోర్ట్స్ పోటీలు/ యోగ సెషన్స్ నిర్వహించాలని, జూన్ 22న మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పాఠశాలలు కళాశాలలు, హై రిస్క్ జోన్, కార్యాలయాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జూన్ 23న హిల్ యూర్ మైండ్ – ప్లాంట్ ఏ ట్రీ – సే నో టూ డ్రగ్స్ కాన్సెప్ట్ తో మొక్కలు నాటాలని, జూన్ 24న సామాజిక మాధ్యమాల ద్వారా, లోకల్ కేబుల్ ఛానల్ ద్వారా డ్రగ్స్ వాడకం వ్యతిరేకంగా ప్రచారం చేయాలని అన్నారు.

జూన్ 25న డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేలా స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ చేపట్టాలని అన్నారు.జూన్ 26న చివరి రోజు డ్రగ్ – అక్రమ మానవ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం నిర్వహిం చాలని, విద్యార్థులు యువతతో ర్యాలీలు చేపట్టాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో డి.సి.పి. కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి పి వేణు గోపాల రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 20 అక్షరం న్యూస్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా నియమితులైన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ. తుమ్మల నాగేశ్వర రావుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సత్కరించారు.ఎమ్మెల్యే విజయరమణ రావు వెంట రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మరియు కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఉన్నారు.

# పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-20 అక్షరం న్యూస్:**

పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు.ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు. పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయి

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన**

**పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-19 అక్షరం న్యూస్**

పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు .గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఎగబిర్యానీ పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ,లి అంగన్ వాడీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పిల్లలకు ప్రీ స్కూల్ విద్య పోషకాహారం, ఆరోగ్య సంరక్షణలో సేవలందిస్తూ విద్య, సామాజిక అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఆట పాటలతో పిల్లలకు కావాల్సిన చదువుతో పాటు, పిల్లల ఎదుగుదలకు బలమైన ఆహారం బాల్య దశలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, సిడిపిఓ కవిత, సూపర్వైజర్ ప్రేమలత, టీచర్లు స్వరూప, రేఖ, రజిత, సుజాత పాల్గొన్నారు.

# హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కోండి సప్త ఋషి



**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 20(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం రోజున హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కోండి సప్త ఋషి,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాదేవి,కోశాధికారిగా డాక్టర్ సందీప్,గౌరవ అధ్యక్షుడుగా డాక్టర్ అక్కు శ్రీనివాస్,గౌరవ సలహాదారులుగా డాక్టర్ తిరుపతి,డాక్టర్ ధర్మ లతో పాటు మొత్తం 15 మంది వైద్యుల బృందం తో కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు.ఈ అసోసియేషన్ జూలై 2015 డాక్టర్ అసోసియేషన్ ప్రారంభం జరిగింది అని ప్రతి రెండు సంవత్సరాలకి కార్యవర్గం మార్పు జరుగుతుంది అని వివిధ కార్యవర్గంతో పాటు సభ్యులుగా వైద్యులు రాజన్న,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్,విజయలక్ష్మీ,హరిప్రియ, శ్రీనివాస్,సురేష్,సంపత్,వాణి,లు కార్యవర్గం లో సభ్యులు అని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ మీడియాకి తెలిపారు.

# పలువురిని బైండోవర్ చేసిన రామగిరి తాసిల్దార్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 20 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని బేగంపేట, నాగేపల్లి, నవాబుపేట, సెంటినరీ కాలనీ, పన్నూరు మొదలగు ప్రాంతాలలో చట్ట నిషేధ నాటు సారాయి తయారీ అమ్మకం మొదలగు విషయాలపై విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు జరిపి పట్టుకున్న తదుపరి గతంలో నాటు సారాయి కేసులలో పట్టుబడిన నీర్ల సర్వేశం, బత్తిని రాజమ్మ, బొంతల సత్తమ్మ అను ముగ్గురు వ్యక్తులను శుక్రవారం రామగిరి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కం తహసిల్దార్ బి సుమన్ ఎదుట ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల పూచికత్తుతో 129 బి ఎన్ ఎస్ ఎస్ -2023 ప్రకారము బైండోవర్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సాయికుమార్ ఎస్సై, శ్రీను, రఘురాం,రవి సిబ్బంది పాల్గొన్నారు.

# కొమిర గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని పెద్ద కొమిర. గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మృగశిర కార్తిలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి గ్రామదేవతలు మహాలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి మరియు పూరపోచమ్మ కట్ట మైసమ్మ దేవతలకు ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా పలువురుమాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు జక్కుల హరీష్ ముదిరాజ్ సంఘ సభ్యులు తోపాటు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# అధికార భాషా హిందీ ప్రోత్సాహానికి మరో అడుగు

**- హిందీ అనువాద పోటీ విజయవంతం**




**జ్యోతినగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అధికార భాష అమలుపై కమిటీ (టోలిక్), రామగుండం పరిధిలోని కార్యాలయాల మధ్య స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ మేనేజర్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం హిందీ అనువాద పోటీ విజయవంతంగా నిర్వహించారు.ఈ పోటీలో సుమారు 50 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో 15 మంది ప్రతిభావంతులుగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ రవీంద్రకుమార్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, మన మాతృభాషతో పాటు అధికార భాష అయిన హిందీని ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరి చొరవను ఆయన అభినందిస్తూ, ఇది వారి భాషాపై ఉన్న ప్రేమకు నిదర్శనమని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీపీసీ అదనపు ప్రధాన మేనేజర్ (సిబ్బంది) బిజోయ్ కుమార్ సిక్దార్ మాట్లాడుతూ, అధికార భాషగా హిందీ అభివృద్ధికి ఎన్టీపీసీ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. టోలిక్ ద్వారా జరుగుతున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని పేర్కొంటూ, స్టేట్ బ్యాంక్ తీసుకున్న ఈ చర్య అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో టోలిక్ సభ్య కార్యదర్శిగా ఉన్న ఎన్టీపీసీ సీనియర్ మేనేజర్ (రాజభాష) ఆదేశ్ కుమార్ పాండే మాట్లాడుతూ, హిందీలో పని చేయడం మన రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ దీనిని నిబద్ధతతో పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ ఫాల్గుని బెనర్జీ నిర్వహించారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా కృతజ్ఞతా తెలుపుతూ సీనియర్ అసోసియేట్ బి. మహావీర్ అభివందనలపాలయ్యారు.పోటీలో పాల్గొని బహుమతి పొందినవారిలో మంథని సతీష్, సంద్యా మాద్రి, గంగమణి చిప్రిశెట్టి, అరుణ సుధ, బి. మహావీర్, యష్ రాజేంద్ర, రామ్ శ్రీకర్, బి. శ్రవణ్ కుమార్, కె. అభిలాష్, అహ్మద్ షరీఫ్ మొహమ్మద్, పి. వెంకటేశ్వర్, కె. సతీష్ కుమార్, చి. శివ సతీష్ కుమార్, కె. రవి ఉన్నారు.

# ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ**

**జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి**




**పెద్దపల్లి టౌన్ జూన్ 20 అక్షరం న్యూస్**

కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం ముందు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేకమైనటువంటి అలుపెరగని విద్యార్థి పోరాటాలను నిర్వహిస్తుందని ఈ దేశంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం పోరాటాలు చేస్తుందని అదేవిధంగా ప్రస్తుత కేంద్ర పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చుతున్నారన్నారు అణగారిన పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని సిలబస్ మార్పులు చేసి మతతత్వ విధానాలు మూఢనమ్మకాలు పెంచేలాగా మార్పులు చేస్తున్నారు విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తున్నారని కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారన్నారు విద్యారంగంలో కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను దేశవ్యాప్తంగా నడిపిస్తున్నది కేవలం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘమే అని వారు అన్నారు పాలకులు నూతన విద్యా సంస్కరణలు పేరుతో విద్యారంగంలో తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి ఎప్పటికీ విద్యార్థుల వెన్నంటే ఉంటూ విద్యార్థుల యొక్క ప్రతి సమస్యపై దేశవ్యాప్తంగా అనేక సమరశీల పోరాటాలు ఉద్యమాలు ఎస్ఎఫ్ఐగా మన దేశంలో చేస్తుంది అని వారు ఈ సందర్భంగా అన్నారు భవిష్యత్ భారతదేశ నిర్మాణానికి, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు నాలుగు రోజుల పాటు కేరళ రాష్ట్రం కోజికోడ్లో జరుగుతున్నాయని ఈ మహాసభల విజయవంతానికి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని వారి సందర్భంగా తెలిపారు ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజు మణిరత్నం నాయకులు అవినాష్, గణేష్, అరవింద్, అభిరామ్, సాయి, రోషన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్)**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రం అయినటువంటి ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎంపీ వంశీకృష్ణకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య ఎంపీ గడ్డం వంశీకృష్ణను శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు మా తాతగారు కాకా వెంకటస్వామి కాలం నుండి ఈ మండలానికి మా కుటుంబానికి ప్రత్యేకమైనటువంటి సంబంధం ఉందని అదే విధంగా స్వామివారి దయ మాపై ఉండి మీకు సేవ చేసే భాగ్యం కలిగించారని అన్నారు ఎప్పటికైనా కాక గడ్డం వెంకటస్వామి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ఈ మండల ప్రజలతో నాకు చాలా అనుబంధం ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకొని మండలాన్ని అభివృద్ధి చేయడానికి సాయశక్తుల కృషి చేస్తానని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి కూడా తమ వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గడ్డం వంశీ వీరాభిమాని అల్లం వినోద్ గుండేటి ఐలయ్య యాదవ్ పచ్చిమట్ల శ్రీనివాస్ ఇరవేన శంకర్ ముదిరాజ్ ఆవుల ముత్తయ్య గోషిక రాజేశం వంగ రవీందర్ యాదవ్ బండి సది. సాతూరు రవి వెంకటరెడ్డి సురేష్ గుండేటి రాహుల్ ప్రభాకర్ తో పాటు అనుకూరి రవీందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఎన్టీపీసీ మజ్దూర్ మహాసంఘ్ 12వ త్రైవార్షిక జాతీయ మహాసభలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20న అక్షరం న్యూస్**

భారతీయ మజ్దూర్ సంఘ్‌కు చెందిన పరిశ్రమల యూనిట్ అయిన ఎన్టీపీసీ మజ్దూర్ మహాసంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో 12వ త్రైవార్షిక జాతీయ మహాసభలు ఈ నెల 21, 22 తేదీలలో టౌన్షిప్లో జరుగుతున్నాయి. .ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా షెడ్యూల్ కులాల జాతీయ సంఘం సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ పాల్గొనున్నారు.గౌరవ అతిథులుగా పరిశోధన మరియు అభివృద్ధి విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రన్ కుమార్ సమంత, ఆఖిల భారత ఉపాధ్యక్షుడు మరియు కేంద్ర నాయకుడు మల్లేశం, ఆఖిల భారత కార్యదర్శి మరియు అదనపు కేంద్ర నాయకుడు రామనాథ్ గణేశ్ పాల్గొనబోతున్నారు.ఈ కార్యక్రమం జ్యోతి ఫంక్షన్ హాల్, పీటీఎస్, జ్యోతినగర్‌లో నిర్వహిస్తున్నారు.ఈ మహాసభలను ఎన్టీపీసీ కార్మిక సంఘం (ఈ-533), బీఎంఎస్, రామగుండం శాఖ నిర్వహిస్తోంది.

# సొంత ఖర్చులతో గుంతలను పూడ్చిన కందుల సతీష్... వాహనదారులకు ఊరట



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్.20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఆర్ఎఫ్సిఎల్ మెయిన్ రింగ్ రోడ్డు ఆర్ఎస్ సర్కిల్ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న రోడ్డుపై ఉన్న గుంతలు పూ డ్చి వేశారు.. ఈ ప్రాంతం గుండా సుమారుగా 20 గ్రామాల ప్రజల రాకపోకలకు సంబంధించిన కనెక్టివిటీ రోడ్డు పైన ఏర్పడిన గుంతలతో వాహనదారులు తరచూ ప్రమాదానికి గురవుతున్న విషయాన్ని గ్రహించి కందుల సతీష్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేయాలనే రామగుండం ఎమ్మెల్యే మక్కా న్సింగ్ రాజ్ ఠాకూర్ స్ఫూర్తితో ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జెసిబి సహకారంతో తన కందుల సతీష్ ట్రాక్టర్ సొంత ఖర్చులతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని సమకూర్చి స్వయంగా శ్రమదానం తో గుంతలను పూడ్చి వాహ నదారుల ఇబ్బందులను తీర్చిన మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ ఈ కార్యక్రమంలో సాని టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం సూపర్వైజర్ శ్రీనివాస్ బండి సాయి పెనుగొండ చంద్ర య్య బాధ శ్రీనివాస్ మొహమ్మద్ గౌస్ ప్రవీణ్ మరుగుదొందరు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

11,సంవత్సరాల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మన గౌరవనీయులు మోడీ ప్రభుత్వం... లిసంకల్ప సాకార వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగాబీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు... బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు ... రామగుండం బీజేపీ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణ ఆదేశాలతో శుక్రవారం గోదావరిఖనిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరంతర కార్యక్రమాల నిర్వహణ కు శ్రీకారం చుట్టింది... అందులో భాగంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి గారు మాట్లాడుతూ....నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వం లో భారతదేశం ప్రపంచం లో 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించింది..వికసిత్ భారత లక్ష్యం సాకర దిశగా, ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతు, ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యావత్ దేశం ప్రధాని కి అభినందనలు తెలుపుతుంది... ఆపరేషన్ సింధూరం పేరు తో ప్రపంచ దేశాలకు మన బలమేంటో చూపించి, ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేసి నూతన ఒరవడి సృష్టించింది అని అన్నారు. ప్రజా శ్రేయస్సే బీజేపీ ధ్యేయం అని అన్నారు....భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఓల్డ్ అశోక్ థియేటర్ సెంటర్ వద్ద రచ్చబండ కార్యక్రమం ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు మూడు నెలల పాటు ఉచిత రేషన్ సన్న బియ్యం, ఉజ్వల యోజన గ్యాస్, ఇంటింటికి మరుగు దొడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్, రహదారులు హైవేల నిర్మాణం, గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి అయితే, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ గారు, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ గారు, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్ గారు, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య గారు, తిలక్ నగర్ మండల అధ్యక్షుడు ఐత పవన్ కుమార్ గారు, శ్రీ జక్కుల నరహరి గారు, అందే రాజ్ కుమార్ చారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, పిట్టల కొమురయ్య, అంకర్ భరత్, కళ్యాణ్, బాలు, పృధ్విరాజ్, దాసరి సుమ, పవన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఘనంగా వడ్డెపల్లి రామచందర్, శంకర్ జన్మదిన వేడుకలు...

ప్రేమ చారిటబుల్ ట్రస్ట్‌లో పౌష్టిక పదార్థాలు, పండ్లు పంపిణీ...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ఇందిరమ్మ కాలనీ, ఎన్టిపిసి లోని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ లో సెంట్రల్ ఎస్. సి. కమిషన్ సభ్యు లు వడ్డెపల్లి రాంచందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు వడ్డపల్లి శంకర్ అన్నల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టి. బి. జి. కె. ఎస్. సభ్యులు వడ్డెపల్లి. శంకర్. మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా సభ్యులందరం కలిసి సింగరేణి కార్మికుల హక్కుల కోసం , సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏండ్ల నుండి శాంతియూత పోరాటాలు, ర్యాలీలు చేస్తూ, ఎప్పటికప్పుడు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సేవలందిస్తున్నామన్నారు. కార్మికులకు అండగా ఉంటున్నామని తెలిపారు. వారి అన్న జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులగా దిల్లీ లో జాతీయ స్థాయిలో సేవలను అందిస్తున్నారని తెలి పారు. సామాజిక దృక్పథంతో ప్రజల సమస్యలను కూడా పరిష్కరించడానికి సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్తున్నామని వివరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, పౌష్టికాహారంలో భాగ ంగా బ్రేడ్ లు, పండ్లు పంపిణీ చేశారు.మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న అమ్మలు, అక్క లు ఆనందంతో స్వరం ఎత్తి వడ్డేపల్లి శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ట్రస్ట్ నిర్వా హకులు దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ రామకృష్ణ కిషోర్ యాదవ్, టి. బి. జి. కె. ఎస్ నాయకులు చెల్పూరి సతీష్, ఆర్ఎంపీ డాక్టర్ బుద్ధార్తి శ్రీనివాస్ పటేల్, డాన్స్ మాస్టర్ మాతంగి ఓంకార్,స్థానికులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల రూపాయల నిధులతో శాలపల్లి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అనేక అభివృద్ధి పనులతో రామగుండం ముందుకు దూసుకుపోతున్నదని ఎం ఎల్ ఏ ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎన్ టి పి సి హెలీప్యాడ్ ట్యాంక్ నుండి నర్రశాల పల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సి సి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రామగుండంలో అన్ని డివిజన్ లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతు న్నాయని అన్నారు. రామగుండంలో మూత పడిన జెన్ కో పవర్ హౌస్ స్థానంలో 55 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టు సాధించామని అన్నారు.రామగుండానికి పునర్ వైభవం తెచ్చే విధంగా నవ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ రామగుండం లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. కాకా వెంకట స్వామి కృషితో సింగరేణి కార్మికులకు ఫించను మంజూరయినప్పటికీ నాటి నుండి నేటి వరకు పెరగలేదని దృష్టికి వచ్చిన వెంటనే పార్లమెంట్ లో ప్రస్తావించి ఫించను మొత్తం పెరగడానికి చర్యలు తీసుకు%శీ%టున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, అసిఫ్ పాషా మహమ్మద్ రహీం అబ్దుల్లా కొలిపాక సుజాత పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిఖని శారద నగర్ శిశుమందిర్‌లో "బీజేపీ వికసిత్ సంకల్ప సభ"





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ నేతృత్వం లో గడిచిన 11సంవత్సరాలుగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత దేశాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకు వెళ్తున్న నేపథ్యంలో శుక్రవారం రామగుండం నియోజకవర్గంవికసిత్ భారత్ " సంకల్ప సభగోదావరిఖని శారదా నగర్ శిశుమందిర్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యేశ్రీమతి శ్రీదేవి హాజరైనారు.. వారు మాట్లాడుతూ "సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్"మరియు "సబ్ కా ప్రయత్న సబ్ కా విశ్వాస్" అనే మంత్రంతో దేశంలో ప్రతి పౌరుడిని అభివృద్ధి పతంలోకి తీసుకువచ్చి వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు వేస్తుందని, నూతన, స్వయంపూర్ణ, సురక్షిత, సాధికారత, అభివృద్ధి చెందిన భారత్ ని నిర్మించడంలో మోడీ గారితో పాటు మనందరి ఆశయంగా మారాలని అన్నారు. నరేంద్ర మోడీ తెచ్చిన అనేక సంస్కరణలు దేశాన్ని విశ్వగురువుగా నిలిపెందుకు దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ దేశ ఆర్థిక వృద్ధి రేటుని పెంచుతూ దేశ శాస్త్ర సాంకేతిక నైపుణ్యం తో మేకిన్ ఇండియా, దేశ అంతర్గత రహదారులు నిర్మించడం ద్వారా వ్యాపార విస్తరణ చేయడం. ఉచిత రేషన్ ద్వారా అట్టడుగు వర్గాలకు లబ్ది చేకూర్చడం, ఉజ్వల పతకం ద్వారా గ్యాస్ కనెక్షన్, చిరువ్యాపారులకు ముద్ర లోన్, చిన్నతరహా పరిశ్రమలకు ఉతం ఇవ్వడం, "భేటీ బచావో భేటీ పడవో"తో ఆడపిల్లలకు విద్య అందిచడం, మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం, ఐఐటీలు, ఐఐఎం లు ఏర్పాటు, యువతి యువకులకు స్కిల్ డెవోలోప్మెంట్, స్మార్ట్ సిటీల నిర్మాణం, మున్సిపల్ కార్పొరేషన్లకు అమృత్ పతకం ద్వారా అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించడం, దేశ రక్షణ విషయంలో రాజిలేకుండా ఆపరేషన్ సిందూర్ తో మన శక్తిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు మోడీ అని అంతర్గత భద్రత విషయంలో రాజీ పడకుండా ఉగ్ర మరియు తీవ్రవాద కార్యకలాపాలు పూర్తి నిర్మూలించే విదంగా చర్యలు తిసుకోవడం, గత ప్రభుత్వాలు ఎవరు చేయని విధంగా ఈ 11సంవత్సరాల మోడీ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ప్రతి కార్యకర్త వికసిత్ భారత్ పేరుతో ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమాలనువివరించాలని అన్నారు.బీజేపీ "వికసిత్ భారత్ సంకల్ప" జిల్లా కో కన్వీనర్ కోమల మహేష్ ఈ సభకు అధ్యక్షత వహించగా వివిధ మండలాల అధ్యక్షులు, గుండబోయిన భూమయ్య, ఐత పవన్ కుమార్, ఆకుల శశి కుమార్, అపర్ణ, సుభాష్, మేరుగు నరేష్ తో పాటుగా సీనియర్ కార్యకర్తలు ముకిరి రాజు,ముస్కుల భాస్కర్ రెడ్డి, తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్, పిడుగు కృష్ణ, సిలివేరీ అంజి, ఇరుగురాల శివ,కుర్ర రాజేందర్, శ్యామ్ పటేల్, సాయిపవన్,జక్కన బాలు, సిలారపు కళ్యాణ్,ఈదునూరి చిరంజీవి,యేసులత, నరేష్, ఆడెపు కార్తీక్ పాల్గొన్నారు.

## ప్రతి చిన్న గల్లీలో కూడా అభివృద్ధి కనబడే విధంగా మీ అందరి ఆశీర్వాదంతో ముందుకు వెళుతున్న....

### ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

5 లక్షల ఎస్ డి ఎఫ్ ఫండ్ తో 34వ డివిజన్ జవహర్ నగర్ లో 12 ఫీట్ల 100మీటర్లతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి గారి ఆధ్వర్యంలో. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. లిఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 34డివిజన్‌లోని జవహర్ నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు .

## ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 20 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన ఆసం మల్లేశం ఇటీవల కారు ప్రమాదానికి గురై అనారోగ్యంతో ఉండగా శుక్రవారం గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమారస్వామి మల్లేష్ ను పరామర్శించి త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించి ఆర్ ఎస్ కె అప్పన్న హస్తం ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొంకురి పోశం, యాట భూమేష్,సదానందం గౌడ్, ఆసం ప్రభాకర్, రోడ్డు సందీప్, బూడిది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ లో వంద కే.వి ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాను



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి ఐదవ డివిజన్ ప్రశాంత్ నగర్ లో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి ఆరు లక్షలతో ప్రశాంత్ నగర్ లో నిర్మించిన 100కేవీ ట్రాన్స్ఫార్మర్ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క పేద కుటుంబానికి దృష్టిలో పెట్టుకొని 2 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తున్నారు. గతంలో మాటిమాటికి కరెంటు కట్టే ఉండేది కానీ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ కూడా కరెంటు కోతలు లేకపోవడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు.ప్రశాంత్ నగర్ లో హంగ్రెడ్ కెవి ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుంది. ఇది పరిశ్రమలు, గృహాల విద్యుత్ అవసరాలకు పెద్ద ఎత్తున తోడ్పాటుగా నిలవనుంది.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం," అని తెలిపారు.దఈ కార్యక్రమంలో బొంతల రాజేష్ గట్ల రమేష్ విద్యుత్ సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## 50 లక్షలతో ప్రశాంత్ నగర్‌లో సిసి రోడ్ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఐదవ డివిజన్ ప్రశాంత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన గౌరవ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ 50 లక్షల రూపాయల తో 16 ఫీట్ల వెడల్పుతో ప్రశాంత్ నగర్ హైవే నుండి రోడ్డు చెరువు కట్ట వరకు టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో సి.సి రోడ్లు నాయకులతో కలిసి ప్రారంభం చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ ఎం ఎస్ రాజ్ ఠాగూర్ గారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# 1,160 కోట్ల బ్యారళ్ల చమురు నిక్షేపాలు

## పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ వెల్లడి

న్యూఢిల్లీ: అండమాన్ సముద్ర జలాల్లో భారీ చమురు నిక్షేపాలు బయటపడినట్టు సమాచారం. ఈ సముద్రంలో చమురు, సహజవాయు నిక్షేపాల కోసం ప్రభుత్వ రంగంలోని ఆయిల్ ఇండియా, ఓఎన్‌జీసీ జరుపుతున్న అన్వేషణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ సముద్ర జలాల్లో దాదాపు 1,84,440 కోట్ల లీటర్ల (సుమారు 1,160 కోట్ల బ్యారళ్లు)కు సమానమైన భారీ చమురు నిక్షేపాలు గురించిన శుభవార్త త్వరలోనే దేశ ప్రజలకు అందిస్తామని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నిక్షేపం ఇటీవల దక్షిణ అమెరికాలోని గయానాలో కనుగొన్నంత భారీ స్థాయిలోనే ఉంటుందన్నారు. దీంతో దేశ చమురు, గ్యాస్ ఉత్పత్తిలో అండమాన్ నికోబార్ దీవులు కూడా చేరనున్నాయి. హెస్ కార్పొరేషన్, చైనాకు చెందిన సీఎన్ఓఓసీ కంపెనీలు గయానాలో ఇటీవల 1,160 కోట్ల పీపాల భారీ చమురు నిక్షేపాన్ని కనుగొన్నాయి. దీంతో చమురు నిక్షేపాలపరంగా గయానా ప్రపంచంలో 17వ స్థానానికి చేరింది. వెలికితీత ఖర్చే..అయితే అండమాన్ సముద్రంలో చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీత అంత తేలిక కాదని కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ తెలిపారు. ఇందుకోసం ఒక్కో బావి తవ్వకం కోసం ఎంతలేదన్నా 10 కోట్ల డాలర్ల (సుమారు రూ.850 కోట్లు) వరకు ఖర్చవుతుందన్నారు. గయానాలోనూ కొత్త చమురు, గ్యాస్ నిక్షేపాల ఆచూకీ కోసం 44 బావులు తవ్వాల్సి వచ్చింది. ఇందుకోసం అధునాతన టెక్నాలజీతో పాటు ఒక్కో బావి తవ్వకం కోసం 10 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఓఎన్‌జీసీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల అన్వేషణ, ఉత్పత్తి కోసం రూ.37,000 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో పెద్ద మొత్తం అండమాన్, నికోబార్ సముద్ర జలాల్లో బావుల తవ్వకం కోసం ఖర్చు చేసినట్టు అధికార వర్గాలు చెప్పాయి. చమురుకు ఢోకా లేదు..మరోవైపు మన దేశంలో ముడి చమురుకు ఎలాంటి కొరత లేదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం మూడు నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నట్టు తెలిపాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అధికార వర్గాలు ఈ విషయం వెల్లడించడం విశేషం. అయితే ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసివేస్తే మాత్రం మన చమురు సరఫరాలకు ముప్పు తప్పకపోవచ్చన్నారు. ఆ ప్రమాదం లేనంత వరకు పీపా చమురు ధర కూడా 75 డాలర్లు మించక పోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వారం కీలక భేటీ.. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంపై అధికార, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై చర్చించేందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ వారం కీలక సమావేశం నిర్వహిస్తోంది. నౌకాయాన కంపెనీలు, కంటైనర్ కంపెనీలు, ఎగుమతిదారుల, వాణిజ్యంతో సంబంధం ఉన్న ఇతర సంస్థల ప్రతినిధులనూ ఈ సమావేశానికి ఆహ్వానించినట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ భర్త్‌వాల్ చెప్పారు. తాత్కాలిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కోసం భారత–అమెరికా మధ్య జరుగుతున్న చర్యలు జూలై 9 లోగానే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.


# బిజినెస్

## యుద్ధ భయాలు బేఖాతరు

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను...

**యుద్ధ భయాలు బేఖాతరు 678 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

**రూ.3.31 లక్షల కోట్ల సంపద వృద్ధి**




ముంబై: ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను నమోదు చేశాయి. ఒక దశలో 747 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్.. చివరికి 677.55 పాయింట్ల లాభంతో 81,796.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.90 పాయింట్ల వృద్ధితో 24,946.50 వద్ద ముగిసింది. గత వారాంతంలో భారీగా పెరిగిన ముడి చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆయిల్ అండ్ గ్యాస్, ఐటీ రంగ షేర్లలో వాలూ బైయింగ్‌కు పాల్పడటం ర్యాలీకి దోహదపడింది. కాగా ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.31 లక్షల కోట్ల పెరుగుదలతో రూ.450.52 లక్షల కోట్లకు (5.24 లక్షల కోట్ల డాలర్లు) చేరింది.

నెలాఖరుకు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ ఐపీఓ: హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల ఐపీఓ ఈ నెలాఖరులో (25–27తేదీల్లో) మార్కెట్లోకి రానున్నట్లు సమా చారం. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ఇప్పటివరకిదే అతిపెద్ద ఐపీఓ కానుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.62,000 కోట్ల మార్కెట్ విలువను ఆశిస్తోంది.

## ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందిండమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.

షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు.. ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఏ సమయంలో తాగాలి..?బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

ఇలా కూడా చేయవచ్చు..ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.



## పాయాను తరచూ తింటే కలిగే లాభాలు ఇవే..



చల్లని వాతావరణంలో వేడి వేడి పాయా తింటే వచ్చే మజానే వేరుగా ఉంటుంది కదా. పాయాను చాలా మంది రోటీలతో తింటారు. బ్రెడ్‌తో కూడా తినవచ్చు. కొందరు అన్నంతో తింటారు. ఎలా తిన్నా కూడా పాయా మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పాయా సూప్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాయా సూప్‌ను తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది వండిన తరువాత గెలాటిన్‌లా మారుతుంది. ఈ క్రమంలో గెలాటిన్ మన శరీరానికి ఉపయోగపడే అనేక అమైనో ఆమ్లాలను కలిగి ఉంటుంది. అమైనో ఆమ్లాలు మనకు శక్తిని అందిస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. కనుక పాయాను తింటే శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

ఎముకల ఆరోగ్యానికి.. పాయాలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, కె, పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పాయాను తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో అనేక రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. పాయాను తింటే ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటన్న వారు పాయాను తింటే మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. కీళ్లలో అరిగిన గుజ్జు తిరిగి ఉత్పత్తి అవుతుంది. దీంతో కీళ్లు మళ్లీ యథావిధిగా పనిచేస్తాయి. నొప్పులు తగ్గుతాయి.

జీర్ణ వ్యవస్థకు.. పాయాను తరచూ తినడంవల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాయా వల్ల మన శరీరంలోకి విడుదలయ్యే గెలాటిన్ జీర్ణ వ్యవస్థలో పలు అమైనో ఆమ్లాలను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. గ్లూటామైన్, గ్లైసీన్ అనే అమైనో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణాశయ గోడలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పాయాను తరచూ తింటే అల్సర్, ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. పాయాలో అనేక అమైనో ఆమ్లాలతోపాటు జింక్, ఐరన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వ్యాధుల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది. వీరు తినకూడదు..పాయా ఉత్పత్తి చేసే కొల్లాజెన్, జెలాటిన్ వల్ల చర్మ ముడతలు పడకుండా దృఢంగా ఉంటుంది. అందువల్ల పాయాను తరచూ తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కండరాల నిర్మాణానికి కూడా పాయా ఎంతగానో దోహదం చేస్తుంది. పాయాను తింటుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పాయా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారు దీన్ని తినకూడదు. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు, శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, గౌట్ సమస్యతో బాధపడుతున్నవారు, సోడియం స్థాయిలు అధికంగా ఉన్నవారు పాయాను తినకూడదు.

## పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..?

పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

రోజుకు ఎంత తాగాలి..?పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.



విటమిన్ సి అందేలా..పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని....

- ప్రతిరోజు యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటాం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం యాదవ్



శేరిలింగంపల్లి జూన్ 20 అక్షరం ప్రతినిధి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ శనివారం (21 జూన్) ఉదయం యోగ కార్యక్రమంలో పాల్గొనాలని బలరాం యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతిరోజు ఉదయం వాకింగ్, యోగ, ఆసనాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వయసుతో నిమిత్తం లేకుండా యువతి యువకులు, వృద్ధులు ప్రతి ఒక్కరు పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని బలరాం యాదవ్ తెలిపారు. కొండాపూర్ డివిజన్ ప్రజలకు బొటానికల్ పార్కులో యోగా దినోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశారని, ఇందులో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రజలు పాల్గొనాలని కోరారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య



జనగామ జిల్లా / రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 20 ప్రేమించిన యువతి దక్కకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన మండలంలోని మ %శీ%దేలగూడెం గ్రామానికి చెందిన ద్యాగల కిరణ్(25) అనే యువకుడు యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని జైనపెల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు ఇఓచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ద్యాగల ఎల్లయ్య- రాజమణి దంపతుల రెండవ కుమారుడు కిరణ్ గత ఆరు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం హైదరాబాద్ కు వెళ్లాడు. హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో నివాసముంటూ అమెజాన్ కంపెనీలో కొరియర్ బాయ్ పని చేస్తున్నాడు. పని చేస్తున్న క్రమంలో ఒక యువతితో ప్రేమలో పడ్డాడు. కొన్ని కారణాలతో ప్రేమ విఫలమైయు వతి దక్కక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై మోటారు సైకిల్ పై యాదాద్రి జిల్లా జైనపెల్లి గ్రామానికి చేరుకుని నిర్మాను ష్య ప్రదేశంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. కిరణ్ మృతితో మండేలగూడెంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ట్రాక్టర్ యాజమానుల కమిటీ అధ్యక్షునిగా మహమ్మద్ రంజాన్



జనగామ జిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 20: మండలంలోని గబ్బెట గ్రామ ట్రాక్టర్ యాజమానుల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యకుడిగా ఎండి.రంజాన్ ఉపాద్యక్షుడిగా పుట్టలు బాబు, ప్రధాన కార్యదర్శిగా పులి రామాంజనేయులు, కార్యదర్శిగా యెలిశాల అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా చిట్యాల యాకయ్య, కొడిశాల సుధాకర్, జనార్ధన్, రాజు, సోమయ్య, సత్యనారయణ ఎన్నికయ్యారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బండివార్ గోవింద్ సహకారం





మద్నూర్ / జూన్ 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రానికి చెందిన బండివార్ గోవింద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 74 విద్యార్థులకు నోట్స్ బుక్ లు అందజేయడం జరిగింది. శుక్రవారం రోజున రథం గల్లీ, పోచమ్మ గల్లీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తో పాటు విద్యా నేర్చుకుంటున్న విద్యార్థులకు గోవింద్ నోట్ బుక్స్, పెన్నులు, పలుకలు, విద్యార్థులకు విద్యా పరంగా అవసరమగు వస్తువులు అందజేయడం జరిగింది. ఆయా పాఠశాలలో పోలీస్ షాకాలో గోవింద్ బండివార్ విధులు నిర్వహిస్తున్నాడు. పాఠశాల హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో పేదింటి విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా ఏర్పడే విధంగా తన వంతు సహకారం అందించడం జరిగింది గోవింద్ బండివార్ విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు క్రమ శిక్షణకు అనుగుణంగా విద్యా నేరవాలని కోరారు. ఇంటికి వెళ్లినంక బయట ఆటలు ఆడకుండా హోమ్ వర్క్ ప్రతి రోజు పూర్తి చేసుకొని మంచిగా చదివి జ్ఞాన వంతులు కావాలని కోరారు. ఉన్నత విద్యలు చదివి కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఆదర్శ ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగాలు పొంది తల్లిదండ్రుల పేరు ప్రాక్యతలు సాధించాలని కోరారు. నేటి విద్యా రేపటి బంగారు భవిష్యత్తునని తెలిపారు. స్మార్ట్ ఫోన్ల జోలికి వెళ్లకుండా పుస్తకాలను స్మార్ట్ విద్యగా మార్చుకోవాలని కోరారు.

## బాబర్ సలీం పా ష ఇంటికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు వంశీ మధ్యాహ్నం ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లో ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా ఇంటికి మధ్యాహ్నం భోజనానికి వెళ్లారు. వంశి రాక సందర్భంగా ఆయన లంచ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గడ్డం వంశి కి బాబర్ శాలువాలతో సత్కరించారు. గుర్తింపు యూనియన్ నేతలు రాజేశ్వర్ కృష్ణయ్య ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాచకొండ వెంకటేశ్వర్లు విజ్రయావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లు ఆలయ అభివృద్ధి చేయాలని ఎంపీకి వినతి పత్రం



ఓదెల /పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్) శుక్రవారం ఓదెల మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని కొలనూర్ ఓదెల పొత్కపల్లి రైల్వే స్టేషన్లు ఆధునికరణ మరియు ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధికి తోడ్పడాలని అదేవిధంగా ఈ రైల్వేస్టేషన్లో అన్ని ఎక్స్ప్రెస్ రైలు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చిన గుండేటి ఐలయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో అల్లం సతీష్ ఐలయ్యతో పాటు రంగా రవీందర్ యాదవ్ పలువురు పాల్గొన్నారు

## సంపత్ నంది పుట్టినరోజు వేడుకలు



ఓదెల /పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్) ప్రముఖ సినీ నిర్మాత దర్శకుడు ఓదెల వాస్తవ్యుడు సంపత్ నంది పుట్టినరోజు వేడుకలను సంపత్ నంది వీరాభిమాని తనతో చదువుకున్న స్నేహితులు మరియు సంపత్ నంది ఫ్యాన్స్ అధ్యక్షులు గడిగొప్పుల సంతోష్ ఆధ్వర్యంలో సంపత్ నంది పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంపత్ నందికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గడిగొప్పుల సంతోష్ మాట్లాడుతూ సంపత్ నంది ఓదెల గ్రామాన్ని ప్రపంచ దేశాలకు తమ సినిమా ద్వారా పరిచయం చేశాడని అలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి మరిన్ని మంచి మంచి సినిమాలు తీసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ బోంగోలు శ్రీనివాస్ గౌడ్ సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి తో పాటు డాక్టర్ సతీష్ డాక్టర్ వెంకన్న నరేష్ మరియు హమాలి సంఘం నాయకులు సదానందం రాజయ్య వెంకటేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





ఓదెల/పెద్దపల్లి జూన్ 20(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి ఆధ్వర్యంలో సుమారు ఎనిమిది లక్షల రూపాయలు తో పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోనీ వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా కార్యక్రమాలు చేస్తామని ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నవి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఓదెల మండలం ఎంఈఓ వై రమేష్ పాఠశాల అధ్యాపకులు మరియు టీం యశస్వి మల్క,దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు..

## తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్) ఓదెల తాసిల్దార్ దిరాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా తన చాంబర్లో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడ గోని శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ గడ్డం శ్యామ్ కుమార్ మరియు అంబాల కుమార్ పాల్గొన్నారు

# పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రారంభం....

బెల్లంపల్లి జూన్ 20( అక్షరం న్యూస్)

తెలంగాణ పాలిసెట్ 2025 ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రవేశాల ప్రక్రియ రెండు విడతల్లో జరగనుంది. ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమా

చారం నమోదు, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం హెల్ప్‌లైన్ సెంటర్, తేదీ, సమయం ఎంపికకు స్లాట్ బుకింగ్ కొరకు జూన్ 24 నుండి జూన్ 28 వరకు అవకాశం కల్పించారు.జూన్ 26 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్,జూన్ 26నుంచి జూలై 1 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక ఉంటుంది.జూలై 4 లోపు సీట్లతాత్కాలిక కేటాయింపు ఉంటుంది. జూలై 4 నుంచి 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ కుఅవకాశం కల్పించారు. అభ్యర్థులు స్లాట్ బుక్ చేసుకొని, సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు త్వరగా హాజరైతే ఆప్షన్లు వినియోగించుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుందని, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, వెంటనే స్లాట్ బుక్ చేసుకోవాలనిఅభ్యర్థులకు, తల్లిదండ్రులకు సాంకేతిక విద్యాశాఖ సూచించింది.వివరణాత్మక నోటిఫికేషన్, హెల్ప్‌లైన్ సెంటర్ల జాబితా, కోర్సుల జాబితా https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇంటర్నల్ స్లైడింగ్ కన్వీనర్ ద్వారా చేపట్టాలని సాంకేతిక విద్యాశాఖ నిర్ణయించింది. జూలై 21 నుంచి 22 వరకు ఇంటర్నల్ స్లైడింగ్ కు అవకాశం కల్పించారు. జూలై 24 లోపు అన్ని సీట్లను కేటాయించి జూలై 23 న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు. జూలై 30 న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి కానుంది....చివరి దశ షెడ్యూల్..మొదటి దశ

లో హాజరు కాని అభ్యర్థులకు స్లాట్ బుకింగ్: జూలై 9 నుంచి 10 వరకు...చివరి దశలో



స్లాట్ బుక్ చేసుకున్న వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్..జూలై 11..ఆప్షన్ల ఎంపిక: జూలై 11 నుంచి 12 వరకు...ఆప్షన్ల ఫ్రీజింగ్: జూలై 12 న..సీట్ల తాత్కాలిక కేటాయింపు: జూలై 15 లోపు...ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ : జూలై 15 నుండి 16 వరకు....కేటాయించిన కాలేజీలో రిపోర్టింగ్: జూలై 15 నుండి 17 వరకు....కాలేజీల ద్వారా అభ్యర్థుల జాయినింగ్ వివరాలను అప్‌డేట్ చేయడానికి చివరి తేదీ: జూలై 18 న..విద్యా సంవత్సరం ప్రారంభం: జూలై 15 న...ఓరియంటేషన్: జూలై 15 నుండి 17 వరకు...తరగతులు ప్రారంభం: జూలై 18

# పట్టణంలో పందుల బెడదను తొలగించాలి

### మాదిగ హక్కుల దండోరా ఆద్వర్యంలో బెల్లంపల్లి ఆర్డీవో తోపాటు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాలు అందజేత



బెల్లంపల్లి, జూన్ 20(అక్షరం న్యూస్)

బెల్లంపల్లిలో పట్టణంలో రోజురోజుకు తొందరగా బెడద తీవ్రతరమై రోడ్డు ప్రమాదాలు ఏర్పడుతున్నాయని మాది అక్కడ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంకా రాజధాని ఆధ్వర్యంలో పలువురు నేతలు ఆర్డీవో తో పాటు మున్సిప ల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలుశుక్రవారంరోజు మాదిగ హక్కుల దండోరా ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ అధ్యక్షతన బెల్లంపల్లి తాసిల్దార్ ఎల్. కృష్ణ, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావుకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతు పట్ట ణంలోని నంబర్ 2 ఇంక్లైన్బస్తి,సుభాష్ నగర్ బస్తీల్లో విచ్చల విడిగా తిరుతున్న పందులతో ఈ నెల 18నాడు అభం శుభం తెలియని పసి బాలుడు మరణించడం జరిగిందని చాల బాధాకరం అని అందులో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం ఉందని ఒక ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఘటనకు కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా డిమండ్ చేస్తుందన్నారు.అంతే కాకుండా పట్టణంలో శాంతి ఖని మైన్ కు డ్యూటీ లకు వెళ్ళే కార్మికులకు కూడా పందుల వలన, కుక్కల వలన,అవుల వలన,చాల ఇబ్బంది అవుతుందన్నారు.ముఖ్యంగా సింగరేణి కార్మికులు డ్యూటీ సమయాలలో డ్యూటీ కి వెళ్తుంటే రోడ్లమీద పందులు.అవులు కుక్కలు అడ్డంవచ్చిన కారణంగా తీవ్రంగా ప్రమాదాల బారిన పడుతున్నారు.కొందరు కార్మికులు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న వర్షాకాలం కారణంగా పందు లు విచ్చల విడి తిరగడంతో వాతావరణం కలుషితమై దోమలువ్యాప్తిచెంది ప్రజారోగ్యం దెబ్బతింటుందని, ప్రజలు డెంగ్యూ , మలేరియా, డయేరియా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు.వెంటనే సంబధిత అధికారులు పందులు,కుక్కలు,ఆవులు రోడ్ల మీద తిరుగకుండ చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో పట్టణంలోని అన్ని ప్రధాన బస్తీ వాసులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగంగారపు రమేష్,రాష్ట్ర సీనియర్ నాయకులు కుషణపల్లి నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిళ్ల దుర్గయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శిఆకునూరి రాజ్ కుమార్,నియోజక వర్గ అధ్యక్షుడు కల్లెపల్లె నవీన్,నియోజక వర్గచేరికల ఇంచార్జి గోగర్ల శేఖర్,ప్రధానకార్యదర్శి గొమాస రాజం,పట్టణ అధ్యక్షుడుఎనగందుల శివాజీ,పట్టణ అధ్యక్షుడు సంగే సారయ్య,పట్టణ కార్యదర్శిబెజ్జాల సంపత్,పట్టణ కార్యదర్శి ఏల్తూరి సురేష్,నాయకులు అరేపల్లి సతీష్,గోగర్ల రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# వర్షాలు బాగా కురవాలని వరద పాశం పోసిన మహిళలు



ఓదెల /పెద్దపల్లి జూన్ 20 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలో సమృద్ధిగా వర్షాలు పడకపోవడం రోని, మృగశిల వెళ్లిపోయి ఆరుద్ర వస్తున్న తరుణంలో ఇప్పటివరకు సమృద్ధిగా వర్షాలు కురువకపోవడంతో ఓదెల మండల కేంద్రానికి చెందిన మహిళలంతా కలిసి ప్రతి దేవుడికి నీటితో జలభిషేకం చేస్తూ ఎప్పుడు వర్షాలు కురువకపోయినా చిన్నయ్య పెద్దయ్యను మనసారా కోలుసుకొని మొక్కుకున్నట్లయితే తప్పకుండా మండలంలో సమృద్ధిగా వర్షాలు పడతాయని నమ్మకంతో మహిళలు అంతా బయలుదేరి ఓదెల గుట్టకు ఉన్న దుబ్బ మల్లన్న మరియు కొమిర. గుట్టకు ఉన్న చిన్నయ్య పెద్దయ్యలను చేరుకొని ఆలయ ముంగట జారుడు బండపై పాలతో వరద పాశం నిర్వహించారు అనంతరం చిన్నయ్య పెద్దయ్య దేవతలకు వర్షాలు పడే విధంగా కరుణించని వేడుకోని పూజలు నిర్వహించారు అదేవిధంగా వచ్చే రెండు మూడు రోజుల్లో ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరూ చిన్నయ్య పెద్దయ్య దర్శించుకొని పూజలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు మహిళలు తెలిపారు

### ఆలయానికి దారి లేక ఇబ్బంది పడ్డ భక్తులు

ఈ నేపథ్యంలో చిన్నయ్య పెద్దయ్య దేవాలయం కాడికి దారి లేక ఇబ్బంది పడుతున్నామని వెంటనే ప్రభుత్వం రెవెన్యూ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని ఈ ఆలయానికి సరి అయినటువంటి రహదారి నిర్మాణం చేయాలని మహిళలంతా కోరారు రాబోయే రెండు మూడు రోజుల్లో చిన్నయ్య పెద్దయ్య గుడి దగ్గరికి చాలామంది చేరుకొని పూజలు చేస్తారని అందువల్ల రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆలయం వరకు దారి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు




## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్: గాంధీ**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/జూన్ 20/ అక్షరంన్యూస్: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆదర్శ పాఠశాల/కళా శాల ప్రిన్సిపల్ గాంధీ పేర్కొన్నారు ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల/కళాశాలలోశుక్రవారంమా దకద్రవ్యాల నిరోధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారుఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల జీవితాలు అంధకారమవుతాయని వాటి వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వాటివినియోగం వ్యస నాల పట్ల నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి విద్యార్థులకు అవగా హన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశా ల వైస్ ప్రిన్సిపల్ జహంగీర్ ఉపాధ్యాయ బృందం కళాశాల బోధనేతర సిబ్బంది పా ల్గొన్నారు

## యోగాతో...ఆరోగ్యమే మహా భాగ్యం

హైదరాబాద్,జూన్20(అక్షరంన్యూస్:

: ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో సుఖం, సంతోషం, సమృద్ధి సాధ్యం. దీనికి ఆర్థిక ఆరోగ్యమూ ఎంతో ముఖ్యం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రపంచమంతా ఏటా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. యోగాలో ఒక ఆసనాన్ని సాధన చేయాలంటే ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం. ఒక్క రోజు సాధనతో పరిపూర్ణత రాదు. ఇది నిరంతర అభ్యాసం. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంలో గణనీయమైన ఆరోగ్యాన్ని సృష్టించవచ్చు. యోగా సాధనలో మనసు, శరీరం సమతుల్యంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం సాధ్యం.యోగాలో ఒక ఆసనాన్ని పరిపూర్ణంగా చేయాలంటే ఓపిక అవసరం. ఒక్క రోజులోనే శరీరం ఆ ఆసనానికి అనువుగా మారదు. మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు యోగా, ధ్యానం ఎంతో తోడ్పడతాయి. కష్టమైన ఆసనాల్ని వేసినప్పుడు వచ్చిన సంతృప్తి, మనల్ని ధైర్యవంతులుగా మారుస్తుంది. అదే విధంగా మన మీద మనకు విశ్వాసం అవసరం. యోగా ఒత్తిడిని తగ్గించడంలో సాయం చేస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వంటివి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆర్థిక జీవితంలోనూ ఒత్తిడిని ఎదుర్కోవడం కీలకం. ఈ సమయంలో ప్రశాంతంగా ఆసనాలు వేయడం అవసరం.


## మన నేరెళ్లను మనమే మరిచామా?

- **మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్**
- **ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు**

హైదరాబాద్,జూన్20(అక్షరంన్యూస్:

మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. స్మరించుకోలేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం.

# ఆరోగ్య ప్రదాయిని యోగా !




హైదరాబాద్,జూన్20(అక్షరం న్యూస్)

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్దతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రొతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగా ఉన్నవారైన, లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్ధమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి.

## అల్లు అర్జున్, అట్లీ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్

**యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ఫిక్స్ అయినట్లు టాక్**



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా వస్తున్నా సంగతి తెలిసిందే. బన్నీ కెరీర్ లో 22వ సినిమాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటి నుండే అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. కోలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ లో ఒకటైన సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ పై ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపికా పాడుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.కాగా ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే క్యూరియాసిటీ నెలకొంది. అనిరుధ్, సాయి అబ్యాంకర్ వీరి ఇద్దరు పేర్లు గత కొన్ని నెలలుగా వినిపిస్తున్నాయి. కానీ ఎవరిని లాక్ చేయలేదు మేకర్స్. ఇప్పుడు అందుతున్న విస్వసనీయ సమాచారం ప్రకారం అల్లు అర్జున్, అట్లీ సినిమాకు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను ఫిక్స్ చేసారని తెలిసింది. త్వరలోనే ఈ విషయాన్నీ అధికారకంగా ప్రకటించ బోతున్నారట మేకర్స్. కోలీవుడ్ లో ఇప్పుడు సాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే సూర్య నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం కరుప్పు తో పాటు లోకేష్ కనగరాజ్ నిర్మిస్తున్న బెంజ్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ సినిమాలకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పుడు అల్లుఅర్జున్ ? అట్లీ కాంబోకు కు కూడా ఈ యువ సంచలం మ్యూజిక్ ఇస్తుండడం మనోడి క్రేజ్ ఎలా ఉందొ తెలుస్తోంది.

## 8 ఏళ్ల తర్వాత టెస్ట్‌లు ఆడుతున్న కరుణ్ నాయర్



కరుణ్ నాయర్... భారత క్రికెట్‌లో ఈ మధ్య బాగా వినిపించిన పేరు. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ఎంపికైనప్పటి నుంచి కూడా కరుణ్‌పై అందరూ దృష్టి పెట్టారు. ఇప్పుడు ఫైనల్ 11లో కూడా చోటు దక్కించుకోవడంతో అతని ఆటపై ఆసక్తి ఏర్పడింది. ఎందుకంటే అతను దాదాపు 8 ఏళ్ల తర్వాత టెస్ట్‌లు ఆడుతున్నాడు. ఒకవిధంగా చెప్పాలంటే ఇది రీ డెబ్యూ లాంటిది. డొమెస్టిక్ క్రికెట్‌లో కరుణ్ చూపించిన ఫామ్, ఇంగ్లాండ్‌లోని ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో చేసిన డబుల్ సెంచరీ టీమిండియా ఫైనల్ 11లో చోటు దక్కేలా చేసింది. వీటితోపాటు టీమ్‌లోని సీనియర్‌లు లేకపోవడంతో కూడా అతన్ని ఎంపిక ఈజీ అయ్యింది. కరుణ్ నాయర్ 2016లో టెస్ట్‌లకు అరంగేట్రం చేశాడు. అతని కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన క్షణం ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్‌లో 303 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను భారత్‌కు రెండవ ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్‌గా చరిత్ర సృష్టించాడు. కానీ, ఈ ఇన్నింగ్స్‌తో అతను టీమ్‌లో స్థిరంగా స్థానం సంపాదించుకోలేకపోయాడు. 2017లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచే అతని చివరి టెస్ట్‌గా మారింది. ఇన్నాళ్లకు ఇప్పుడు మరోసారి ఇంగ్లండ్‌తో టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడీ 33 ఏళ్ల ప్లేయర్. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్ కరుణ్ నాయర్ కెరీర్‌కు చాలా కీలకం. మంచి కమ్‌బ్యాక్ అవుతుందని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే అతన్ని ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దించుతున్నారు. అతనిపై ఉన్న అంచనాలను మరింత పెంచేసేలా ప్రాక్టీస్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం మొదటి టెస్టులో ప్లేయింగ్ లెవ్‌లో స్థానంభించేలా చేసింది. కరుణ్ నాయర్‌కు టీమ్‌లో కెఎల్ రాహుల్‌తో మంచిస్నేహం ఉంది. ఇద్దరు 11 సంవత్సరాల వయస్సు నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు. ఇద్దరూ 33 ఏళ్ల వయసులో ఉన్నారు. ఈ సిరీస్‌కు ముందు కెఎల్ రాహుల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "మేము ఇద్దరం చాలా కాలం భారత్‌కు కలిసి ఆడాలని కోరుకుంటున్నాం. కరూన్ డొమెస్టిక్ క్రికెట్‌లో ఫార్మ్‌తో టీమ్‌లోకి వచ్చాడు. ఎలాగైనా టీమ్‌లోకి తిరిగి రావాలనే తపనతో రాణించాడు. అనుకున్నది సాధించాడని అని చెప్పాడు. కరుణ్ నాయర్‌కు ప్రాక్టీస్ మ్యాచ్‌లో గాయమవడంతో మొదటి మ్యాచ్‌కు అందులో ఉంటాడోలేడో అని అనుకున్నారు కానీ చివరకు ప్లెయింగ్ 11లో స్థానం సంపాదించుకున్నాడు. కరుణ్ నాయర్ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో బంతి రిబ్స్‌కు తగిలింది. దీంతో బాధతో విలవిలలాడిపోయాడు. కానీ కాసేపటికే మళ్లీ బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ ఘటన తన ఫిట్నెస్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపలేదు. కరుణ్‌తో బ్యాటింగ్ కోచ్ ప్రత్యేకంగా మాట్లాడి స్టాన్స్, టెక్నిక్‌లో మార్పులు గురించి సూచనలు చేశాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్ కొంత మెరుగైనట్టు కనిపించింది. మాజీ భారత బ్యాట్స్మన్ ముహమ్మద్ కైఫ్ కరుణ్ నాయర్ పునరాగమనాన్ని సపోర్ట్ చేశాడు. "కరూన్ నాయర్ ద్రవిడ్, లక్ష్మణ్, పుజారా వంటి బ్యాట్స్‌మెన్ స్థాయిలో ఆడగలడు. అతను రంజీలో పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇంగ్లాండ్‌లో టెస్ట్‌లు ఆడేటప్పుడు ఈ టైప్ బ్యాట్స్మన్‌కు ఎంతో అవసరం" అని కైఫ్ అభిప్రాయపడ్డారు.

'ఇంగ్లాండ్‌లో టెస్ట్‌లు ఆడేటప్పుడు, బ్యాట్స్మన్ ఒక్కరోజు పూర్తిగా బ్యాటింగ్ చేయగలిగితే టీమ్‌కు మంచిది. కరుణ్ నాయర్‌లో ఈ సామర్థ్యం ఉంది. అతను గ్రౌండ్ షాట్స్‌తో పరుగులు సాధించగలడు. ఇంగ్లాండ్‌లోని పిచ్‌లు సీమ్, స్వింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కరుణ్ నాయర్ టైప్ బ్యాట్స్మన్‌కు ఎంతో అవసరం" అని కైఫ్ అభిప్రాయపడ్డారు.

# జట్టులో నితీష్‌కు దక్కని చోటు

- జట్టులోకి శార్దూల్ ఠాకూర్..
- సాయి సుదర్శన్‌కూ అవకాశం
- ఇంగ్లాండ్‌తో భారత్ తొలి టెస్టు షురూ
- టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్



భారత్– ఇంగ్లాండ్ మధ్య హెడింగ్లీ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం అయ్యింది. ఈ మ్యాచ్?లో టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ తొలుత బ్యాటింగ్?కు దిగనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి మ్యాచ్ కావడం వల్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్?లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి నిరాశే మిగిలింది.ఎన్నో ఆశలతో ఇంగ్లాండ్?కు పయణమైన నితీశ్?కు తొలి మ్యాచ్?లో చోటు దక్కలేదు. ఆల్?రౌండర్ కోటాలో నితీశ్?కు బదులుగా మేనేజ్?మెంట్ శార్దూల్ ఠాకూర్?ను ఎంపిక చేసింది. అయితే ఈ సిరీస్?లో ఇది మినహా ఇంకా నాలుగు మ్యాచ్?లు ఉన్నాయి. తదుపరి మ్యాచ్?ల్లోనైనా నితీశ్ చోటు దక్కించుకోవాని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కాగా, గతేడాది నవంబర్?లో బోర్డర్– గావస్కర్ ట్రోఫీతో నితీశ్ టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. ఈ సిరీస్?లో పూర్తిగా ఐదు మ్యాచ్?లు ఆడాడు. కెరీర్?లో తొలి సీజన్, అదీనూ ఆసీస్ గడ్డపై ఆడినప్పటికీ నితీశ్ ఆకట్టుకున్నాడు. 9 ఇన్నింగ్స్?లో 37 సగటుతో 298 పరుగులు చేశాడు. ఇందులో ఓ సూపర్ సెంచరీ ఉంది. కాగా, రీసెంట్?గా ముగిసిన ఐపీఎల్?లో అదరగొట్టిన యంగ్ ప్లేయర్ సాయి సుదర్శన్ ఈ మ్యాచ్?తో టెస్టు అరంగేట్రం చేశాడు. 23ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ 2023లో వన్డే, 2024లో టీ20ల్లో ఎంట్రీ ఇవ్వగా టెస్టుల్లో తాజాగా అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్?లో సుదర్శన్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు దిగే ఛాన్స్ ఉంది. మరోవైపు, దాదాపు 8ఏళ్ల తర్వాత కరుణ్ నాయర్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అతడు మిడిలార్డర్?లో బ్యాటింగ్?కు రానున్నాడు. కరుణ్ చివరిసారిగా 2017లో టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత పలు కారణాలతో జట్టులో చోటు కోల్పోయాడు. సాయి సుధర్సన్, టీమ్‌లో ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడో, టెస్టలలో ఎలాంటి ప్రదర్శన చేస్తాడో అన్న చర్చ సాగింది. ఇంగ్లండ్ వేళ్లే టీంలోనే కాదు ఇప్పుడు ఏకంగా ప్లేయింగ్ లెవన్‌లో చోటు లభించింది. ఇంగ్లాండ్‌లో టెస్ట్‌లు ఆడే అవకాశం ఏ క్రికెటర్ అయినా ప్రతిష్టాత్మకంగా భావిస్తాడు. సద్వినియోగం చేసుకొని సత్తా చాటాలని అనుకుంటారు. ఇప్పుడు అదే భావన వ్యక్తం చేశాడు సాయి సుదర్శన్. ఇంగ్లీష్ పిచ్‌లు అంత ఈజీగా ఉండవు. అలాంటి పిచ్‌లపై అరంగేట్రం చేస్తున్న సాయి సుదర్శన ప్రదర్శన ఎలా ఉంటుందో అన్న ఆసక్తి ఆయన అభిమానుల్లో ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగే మొదటి టెస్ట్ మ్యాచ్‌కు భారత టీమ్‌లో కెప్టెన్‌గా శుభ్‌మన్‌గిల్ ఉంటే... ఓపెనర్లుగా జైస్వాల్, కెఎల్ రాహుల్ ఉన్నారు. సాయి సుధర్సన్‌కు టీమ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రాక్టీస్ సెషన్లలో కోచ్ గౌతం గంభీర్ అతనితో మాట్లాడి పిచ్ స్వభావంపై టెక్నిక్‌పై కొన్ని సూచనలు చేశాడు. సాయి సుధర్సన్ పిచ్‌ను చూసి, ప్రార్ధన చేసి, ఫిస్ట్ పంప్ చేసిన సంగతి వైరల్ అయింది. అప్పుడే ఫస్ట్ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడనే విషయం ఖరారు అయ్యింది. ఇప్పుడు ఏకంగా అధికారిక ప్రకటన వచ్చేసింది. సాయి సుధర్సన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తుండగా కరణ్ నాయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సాయి సుదర్శన కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా, ఫస్ట్–క్లాస్ క్రికెట్‌లో కూడా మంచి ఫార్మ్ కనబరిచాడు. అతను 29 ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌ల్లో 1957 పరుగులు సాధించాడు. ఓపెనర్‌గా 33 ఇన్నింగ్స్‌ల్లో సగటు 42.33, మూడవ స్థానంలో 8 ఇన్నింగ్స్‌ల్లో సగటు 34.88, ఆరవ స్థానంలో 6 ఇన్నింగ్స్‌ల్లో సగటు 45.33తో పరుగులు సాధించాడు.ఇంగ్లాండ్‌లో సర్రే కౌంటీ క్రికెట్ క్లబ్‌తో కొన్ని మ్యాచ్‌లు ఆడిన అనుభవం కూడా సాయికి ఉంది. అతను 7 మ్యాచ్‌లు ఆడి, ఇంగ్లీష్ పరిస్థితులను అర్థం చేసుకున్నాడు. ఇది ఈ టెస్ట్ మ్యాచ్‌లో అతనికి చాలా ఉపయోగపడుతుందని టీమిండియా భావిస్తోంది. చాలా క్షాలం తర్వాత జట్టులోకి కరుణ్ నాయర్ రీ ఎంట్రీ ఇచ్చాడు. తను ఈ మ్యాచ్ లో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక బ్యాటింగ్ లైనప్ విషయానికొస్తే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. ఈ మ్యాచ్ తనకు డెబ్యూ కావడం విశేషం. సీనియర్ ప్లేయర్ అయిన అభిమన్యు ఈశ్వరన్ ను కాదని సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నారు.

# ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్ నెగ్గడమే అతి పెద్ద విజయం

**టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్**



ఐపీఎల్ ట్రోఫీ నెగ్గడం, ఇంగ్లాండ్?లో సిరీస్ దక్కించుకోవడం రెండింట్లో నీకు ఏది ముఖ్యమని ప్రెస్?మీట్?లో అడగ్గా, గిల్ ఒక్క సెకన్ ఆలోచించకుండానే రిప్లై ఇచ్చాడు. 'ఐపీఎల్ ట్రోఫీ కంటే ఇంగ్లాండ్?లో టెస్టు సిరీస్ నెగ్గడమే అతి పెద్ద విజయం. కెప్టెన్?గా ఇంగ్లాండ్?లో జట్టుకు నాయకత్వం వహించే అవకాశం లభించడం చాలా అరుదు. మనం ఉత్తమమైన ప్లేయరైతే రెండు మాడుసార్లు ఈ ఛాన్స్ దక్కొచ్చేమో. కానీ, ఐపీఎల్ ప్రతి ఏడాది వస్తుంటుంది. ట్రోఫీ సాధించడం కోసం ప్రతీ సంవత్సరం ఛాన్స్ ఉంటుంది. కానీ, %ూజుచీూ% (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో టెస్టు సిరీస్ సిరీస్ దక్కించుకోవడం నిజంగా అతి పెద్ద విషయం' అని గిల్ రిప్లై ఇచ్చాడు.అలాగే తమ జట్టుపై ఉన్న సందేహాలను కూడా గిల్ సమర్థంగా తిప్పికొట్టాడు. 'టీమ్‌ఇండియాకు నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఇక విరాట్ భాయ్? నాలుగో స్థానంలో బ్యాటింగ్ కోసం కోచ్ గంభీర్ భాయ్?తో చర్చించాను. సెంకడ్ డౌన్?లో నేనే బ్యాటింగ్?కు వస్తా. కెప్టెన్సీ గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడిలో పడడం నాకు ఇష్టం లేదు. ఈ సిరీస్?లో ఉత్తమ బ్యాటర్?గా నిలవాలని అనుకుంటున్నా. గత ఫలితాలను పెద్దగా పట్టించుకోం. పూర్తి స్థాయిలో బరిలోకి దిగుతాం. మా ఆటతీరుపై అవగాహన రావాలంటే ఆగస్టు దాకా వేచి ఉండండి' అని గిల్ పేర్కొన్నాడు. కాగా, ఈ సిరీస్?లో భారత్ ఐదు టెస్టు ఆడనుంది. ఇందులో భాగంగా తొలి మ్యాచ్ శుక్రవారం ప్రారంభం అవుతుంది. ప్రతి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం కానుంది. సోనీ స్పోర్ట్స్ 5 ఛానెల్?, సోనీ లివ్, జియోస్టార్?లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉండనుంది.

# నల్లటి బ్యాండ్లతో బరిలోకి దిగిన టీమిండియా క్రికెటర్లు



భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రారంభమైన మొదటి టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్, భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి మ్యాచ్ లీడ్స్‌లోని చారిత్రాత్మక హెడింగ్లీ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో యంగ్ ప్లేయర్ సుదర్శన్ తన టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టగా, మరో సీనియర్ ప్లేయర్ కరుణ్ నాయర్ కూడా 8 సంవత్సరాల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో, రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి చేతి బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్‌లు ధరించారు. జాతీయ గీతానికి ముందు రెండు జట్లు రెండు నిమిషాల మౌనం పాటించాయి. జూన్ 12న, అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం %ూ×%171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 270 మందికి పైగా మరణించారు.జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ప్రయాణీకులలో 169 మంది భారతీయులు, బ్రిటన్, పోర్చుగల్ మరియు కెనడా పౌరులు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 270 మందికి పైగా ఈ ఘోర ప్రమాదంలో మరణించారు. దీనికి సంతాప

# 5 బంతుల్లో 4 వికెట్లు..

**తమిళనాడు ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో అద్భుతమైన ఫీట్**

క్రికెట్ అంటేనే అనూహ్య మలుపులు, ఉత్కంఠభరితమైన క్షణాలు. అలాంటి ఒక అద్భుత ఘట్టం తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో చోటు చేసుకుంది. సేలం వేదికగా జరిగిన ఒక మ్యాచ్‌లో సూర్య ఆనంద్ అనే యువ బౌలర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో తన జట్టుకు అసాధారణ విజయాన్ని అందించాడు. చివరి ఓవర్‌లో 5 బంతుల్లో ఏకంగా 4 వికెట్లు పడగొట్టి, హ్యాట్రిక్ సాధించి, నెల్లై రాయల్ కింగ్స్‌ను నివ్వెరపరిచాడు. సీచెమ్ మదురై పాంథర్స్ వర్సెస్ నెల్లై రాయల్ కింగ్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. మదురై పాంథర్స్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లై రాయల్ కింగ్స్ విజయం దిశగా సాగుతోంది. చివరి రెండు ఓవర్లలో వారికి కేవలం 11 పరుగులు మాత్రమే అవసరం కాగా, చేతిలో 4 వికెట్లు ఉన్నాయి. నెల్లై విజయం దాదాపు ఖాయం అనిపించింది. అయితే, 19వ ఓవర్‌ను వేయడానికి సూర్య ఆనంద్ వచ్చాడు. అప్పటి వరకు నెల్లై జట్టు క్రీజ్‌లో నిలదొక్కుకున్న సొనూ యాదవ్ (32) ను మొదటి బంతికే అవుట్ చేసి సూర్య ఆనంద్ మదురైకి ఆశలు రేపాడు.

తర్వాతి బంతి డాట్ బాల్. ఆ తర్వాత జరిగిన మూడు బంతుల్లో యుధీశ్వరన్ (0), సచిన్ రాఠీ (0), ఇమ్మాన్యుయేల్ చెరియన్ (0) లను వరుసగా అవుట్ చేసి సూర్య ఆనంద్ హ్యాట్రిక్ నమోదు చేయడంతో పాటు మొత్తం 5 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. ఈ అనూహ్య బౌలింగ్‌తో నెల్లై రాయల్ కింగ్స్ 18.5 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా, సీచెమ్ మదురై పాంథర్స్ 10 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. సూర్య ఆనంద్ ఈ అద్భుతమైన ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు. అతని ఈ ప్రదర్శన కేవలం బౌలర్లు కూడా మ్యాచ్‌లను గెలిపించగలరని నిరూపించింది. ఈ విజయంతో మదురై పాంథర్స్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది.క్రికెట్ అభిమానులకు ఈ మ్యాచ్ ఒక చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది. సూర్య ఆనంద్ అద్భుతమైన బౌలింగ్ చివరి క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చివేసింది. ఈ ప్రదర్శన తమిళనాడు ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిపోతుంది. సూర్య ఆనంద్ లాంటి యువ ప్రతిభావంతులకు ఈ లీగ్ ఒక అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది.

## నాని హిట్-3 సినిమాకు చిక్కులు

**కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత**




నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.

## సినిమా వాళ్ల కోసం సితారే జమీన్ పర్

**ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలసి వచ్చిన అమీర్ ఖాన్**



బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సినిమా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమిర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు.ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్‌ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. 'ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చింది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజుల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను' అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ - కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. 'నిజం చెప్పాలంటే ఆమిర్ ఈ కథ నాకెప్పుడో చెప్పారు. ఆయన అప్పుడే ఈ సినిమాపై వర్క్ చేయాల్సింది కాకపోతే ఆ సమయంలో వేరే పేపర్ వర్క్‌లో బిజీగా ఉన్నారు' అని అన్నారు. సల్మాన్ మాటలతో అక్కడున్న ఫొటోగ్రాఫర్లు అందరూ నవ్వులు పూయించారు. ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమె తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.

# 8 వసంతాలు...కొత్త ప్రయత్నం

అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా? ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది? వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు? శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి,




అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత





సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది. ద్వితీయార్ధంలోని ప్రేమకథలో ఏమాత్రం బలం లేకపోగా, చాలా సన్నివేశాలు మెలో డ్రామాని తలపిస్తాయి. సంజయ్ రాసిన రాణిమాలిని అనే వేశ్య కథని చదివి, అతనితో ప్రేమలో పడటం కానీ, ఆ ప్రేమని త్యాగం చేయాలనుకోవడం కానీ ఏమాత్రం సహజంగా అనిపించదు. ప్రథమార్ధంలో శుద్ధి పాత్ర ఎంత బలంగా, ఎంత హుందాగా కనిపిస్తుందో... చివరికి వచ్చేసరికి ఆ పాత్ర తాలూకు ప్రభావం తగ్గిపోతుంది. అనంతిక సనిల్‌కుమార్ అందం, ఆమె నటన ఈ సినిమాకి ప్రత్యేకం. ఆమె స్క్రీన్ ప్రజెన్స్ ప్రేక్షకుల్ని కళ్లు తిప్పుకోనీయకుండా చేస్తుంది. హావభావాలు అద్భుతం అనిపిస్తాయి. లవర్‌బాయ్‌గా కనిపించిన హను రెడ్డి ప్రేమకథలకి తగ్గ హీరో అనిపిస్తాడు. అతని స్క్రీన్ ప్రజెన్స్ కూడా చాలా బాగుంది. భావోద్వేగాలతోనూ మెప్పిస్తాడు. మరో నటుడు రవి దుగ్గిరాల తన పాత్రకు న్యాయం చేశాడు.సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి కెమెరా పనితనం అద్భుతం అనిపిస్తుంది. ఊటీ, కశ్మీర్ అందాల్ని ఆయన తన కెమెరాతో చూపించిన తీరు మణిరత్నం సినిమాల్ని గుర్తు చేస్తుంది. హెషామ్ సంగీతం మరో హైలైట్. దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కవితాత్మక స్పర్శతో కథని చెప్పాలనుకోవడం మెచ్చుకోదగ్గ ప్రయత్నమే.

# శేఖర్ కమ్ములకు పరీక్ష పెట్టిన కుబేర

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగార్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ప్రేక్షకుల ముందుకు వచ్చింది.


దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపోతోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభుత్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతున్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వాధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటాను కోట్లు సంపాదిస్తున్న ఆ కంపెనీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'. దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్బ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరియాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా? వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా? తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు? అనేది 'కుబేర' కథ.




రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!!

ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు. ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టర్ 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే పలు సంఘటనల్లో ఇరుక్కుపోతుంది. ఈ సినిమా చేయడం కూడా అలాంటిదే అనిపిస్తోంది. నటీనటుల్లో చెప్పుకోవాల్సిన మరో వ్యక్తి జిమ్ సార్బ్. కార్పొరేట్ టైకూన్ గా అదరగొట్టేశాడు. మిగిలిన వారూ సందర్భోచితంగా నటించారు. నాగ్ భార్య పాత్రను సునయన చేసింది. అయితే ఎంచుకున్న కథలో దమ్ములేకపోవడం, దాన్ని సరిగా తెర మీద ప్రెజెంట్ చేయక పోవడంతో ప్రేక్షకులు నిరాశకు గురికాకతప్పదు. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని కథను రాసుకుని శేఖర్ కమ్ముల తప్పుచేశారనిపిస్తుంది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609